batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

23 నవంబర్ 2026
సోమవారం

తాజా వార్తల సద్దిమూట



6 లో

మంచిప్ప కొండెం చెరువు ప్రాజెక్టును
పాత డిజైన్‌తోనే పూర్తి చేస్తాం..

ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా మంచిప్ప కొండెం చెరువు ప్రాజెక్టును పాత డిజైన్‌తోనే పూర్తి చేస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు.

– నిజామాబాద్ రూరల్, బతుకమ్మ

పోస్టింగ్ రూరల్ ఏరియా...
పని చేసేది అర్బన్ ప్రాంతం..!

- వైద్య ఆరోగ్యశాఖలో సూపర్ వైజర్ క్యాడర్ అంతా డిప్యూటేషన్లే
- జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో బట్టబయలు
- గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అందని ప్రభుత్వ వైద్యం
- అధికార యంత్రాంగం పర్యవేక్షణ కరువు
- వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్లపై జోరుగా చర్చ

2 లో

నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామం 56 కిలో మీటర్ల దూరంలో ఉంది. దాదాపు గంటన్నర ప్రయాణిస్తే కానీ అక్కడికి చేరుకోలేము. అలాంటి జిల్లా కేంద్రం నుంచి శివారు ప్రాంతానికి విసిరేసినట్లుగా ఉన్న చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ నెల 21న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్ సీలో ఉండాల్సిన స్టాఫ్ ఎవరు లేకపోవడాన్ని చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రధానంగా రిజిస్టర్ ను చూసి షాక్ కు గురయ్యారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పని చేయాల్సిన సూపర్ వైజింగ్, స్టాఫ్ డిప్యూటేషన్ పై జిల్లా కేంద్రం సమీపంలోని పని చేస్తుండడాన్ని ఒకింత అనుమానం వ్యక్తం చేశారు. ఉన్నఫళంగా డిప్యూటేషన్లను రద్దు చేయాలని అప్పటికప్పుడు వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని ఆదేశించారు.

– నిజామాబాద్, బతుకమ్మ





రేవంత్‌కు కేటీఆర్ సవాల్...!



సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ హై కమాండ్‌కు గులాం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే మహిళలను కోటీశ్వరులు చేయడం దేవుడెరుగని... లక్షాధికారులను చేసి చూపెట్టాలని సవాల్ చేశారు. మహిళలను లక్షాధికారులను చేస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఛాలెంజ్ చేశారు. వరంగల్ నగరంలో ఈరోజు (ఆదివారం) నిర్వహించిన బీఆర్ఎస్ జనచైతన్య బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

2 లో



ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు
రూ.5 లక్షల భరోసా..

- అవగాహన సదస్సులో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి
- సద్వినియోగం చేసుకోవాలని కోరిన రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్
- ఎక్కడి నుండి అయిన వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు

2 లో



బీఎం సందీప్‌కు స్వాగతం పలికిన సీఎం, పీసీసీ చీఫ్



6 లో

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా నియమితులైన ఎఐసిసి నాయకులు బి.ఎం.సందీప్ ఆదివారం హైదరాబాద్ చేరుకున్నారు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం హైదరాబాద్ గాంధీ భవన్ లో పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

– హైదరాబాద్, బతుకమ్మ

ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు

రూ.5 లక్షల భరోసా..





నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించాలనే సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకొని ముందుకు సాగుతోంద న్నారు. సంక్షేమ పథకాల అమలులో మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట అనేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన, నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు చేయూత పింఛన్ల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రమాదవశాత్తు కుటుంబ పోషణ చేస్తున్న వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5లక్షల బీమా అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని అన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోం దని ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో మహిళా సంఘాలకు రూ.1,100 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగింద న్నారు. మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మంచిప్ప ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని భారీగా పెంచారని ఆక్షేపించారు. విమర్శిం చారు. మంచిప్ప రిజర్వాయర్ ద్వారా రాంపూర్ గ్రామానికి సైతం సాగునీరు అందిం చేలా ప్రభుత్వం తరఫున అన్ని ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం అందిస్తున్నా మని,ఈ నెల 26వ తేదీ నుంచి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకో వాలని ప్రజలకు సూచించారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యతనిస్తూ?ఆ తర్వాతే సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ గతంలో కేవలం రైతులకు మాత్రమే పరిమితమైన బీమా సౌకర్యాన్ని ఇప్పుడు ప్రతి పేద కుటుంబానికి విస్తరించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. గత పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డుల జారీని పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అనేక కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కొత్తగా 3500 మందికి పైగా లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తోందన్నారు. సంవత్సరానికి రూ.20 వేల కోట్ల రుణాల పరిమితి ఉన్నప్పటికీ, మూడేళ్లలోనే ఆ పరిమితికి మించి రూ.79 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలకు అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, రానున్న రోజుల్లో భూమిలేని నిరుపేదలకు సైతం ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రైతులకు వరి ధాన్యానికి రికార్డు స్థాయిలో ధర లభిస్తోందన్నారు. రైతులు ఎవరూ రూ.3 వేల కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించవద్దని ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే??రానున్న రోజుల్లో మంచిప్ప ప్రాజెక్టు ద్వారా గ్రామానికి కూడా సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ?ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తిస్తుందని 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన వారు బీమా సదుపాయం కోసం వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాలు??మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీలలో జీవిత బీమా వివరాల నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని, అర్హత కలిగిన వారు ఎక్కడి నుంచి అయినా వివరాలను నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని వెల్లడించారు. డిసెంబర్ 20వ తేదీ వరకు వివరాల నమోదుకు అవకాశం కల్పించారని దీనిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత ఉంటే డిసెంబర్ 10వ తేదీ లోపు రేషన్ కార్డులు మంజూరు చేయాలని తద్వారా వారు కూడా బీమా పథకం ద్వారా లబ్ధి పొందుతారని అధికారులకు సూచించారు. ఆహార భద్రత కార్డు నెంబర్ ఆధారంగా ఆన్ లైన్లో వివరాలు నమోదు చేసిన మీదట బీమా చేసుకున్న వ్యక్తి మొబైల్ ఫోన్ కు సమాచారం వస్తుందని అన్నారు. నామినీల వివరాలు తెలుపాల్సి ఉన్నందున బీమా చేసుకునే వ్యక్తి నమోదు శిబిరానికి తప్పనిసరి హాజరై వివరాలు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే నామినీలు రావాల్సిన అవసరం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో పొందుపరుస్తూ ఈ పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా విజయవంతంగా అమలు చేస్తామని దశల వారీగా అన్ని ప్రాంతాల్లో నమోదు శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. కాగా?ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, బోర్లు సైతం అడుగంటుతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రైతులు రెండో పంటగా వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని??ప్రభుత్వ సూచనలను రైతులు పాటించాలని విజ్ఞప్తి చేశారు. భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలని ధ్యేయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీసర్వే ప్రక్రియకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్,రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ తారాచంద్ నాయక్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ నాగరాజు, సర్పంచ్ రమ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేవంత్‌కు కేటీఆర్ సవాల్..!



కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ 420 హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. దేశంలోనే అతిపెద్ద దావాఖానాను వరంగల్‌లో మాజీ సీఎం కేసీఆర్ నిర్మించారని ప్రస్తావించారు. కానీ ఇప్పటి వరకూ రేవంత్‌రెడ్డి ఎందుకు ప్రారంభించలేదని నిలదీశారు వరంగల్‌లో ఐటీ రంగాన్ని నాశనం చేశారని ఆగ్రహించారు.

అందుకే ఇంటర్మీడియట్ కాలేజీలను తీసేస్తున్నారు..

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుద్ రెడ్డి తమ ప్రభుత్వంలో అవినీతి ఉందనీ చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. కొండా సురేఖ బిడ్డ, సురేఖ కూడా ఈ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేశారని ప్రస్తావించారు. రేవంత్ రెడ్డి బిడ్డ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిడ్డల కోసం ఇంటర్మీడియట్ కాలేజీలను తీసేస్తున్నారని ఆరోపించారు. ఈ ముఖ్యమంత్రి వరంగల్ అభివృద్ధికి చేసిందేమీలేదని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి అభివృద్ధి చేస్తానంటే తాను ఏమైనా అడ్డమొచ్చానా..? అని ప్రశ్నించారు. వరంగల్ నగరానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ లేదని... వరంగల్లే ఫ్యూచర్ సిటీ అని స్పష్టం చేశారు. కాళోజీ కళాక్షేత్రంలో కూడా ఆఫీసు పెడతమన్నారని... ఇక్కడ బీఆర్ఎస్ సభ ఉందని తెలియగానే నిర్ణయం వెనక్కు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అమిత్ షాకు వత్తాసు పలకడం తప్పా.. తెలంగాణ గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని అన్నారు.

500 రోజుల్లో అధికారంలోకి బీఆర్ఎస్..

తెలంగాణలో 500 రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. 2028లో కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని జోస్యం చెప్పారు. ఉద్యమ సమయంలో వరంగల్‌లో తనకు, పార్టీకి చాలా అనుబంధం ఉందని ప్రస్తావించారు. వరంగల్‌లో తాము ఏ సభ పెట్టినా విజయవంతం అయిందని తెలిపారు. కరోనా సమయంలోనూ బీఆర్ఎస్ హయాంలో సంక్షేమం ఆగలేదని గుర్తుచేశారు. ఎన్నికల టైంలో కేసీఆర్ అబద్దాలు చెప్పలేదని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డికి చేతులు రావట్లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలోనే వరంగల్‌కు ఐటీ కంపెనీలు వచ్చాయని వెల్లడించారు. కొండా సురేఖ కుమార్తె ఏం చెప్పిందో అందరికీ తెలుసునని అన్నారు. రేవంత్‌రెడ్డివి ప్రజలకు అమోదయోగ్యం కాని ఆలోచనలని విమర్శించారు. వరంగల్‌ను ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మోసపోతే గోస పడతామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీకి మోకరిల్లుతున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోస్టింగ్ రూరల్ ఏరియా ...

పని చేసేది అర్బన్ ప్రాంతం..!

దానితో వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్ల వ్యవహారం చర్చకు దారితీసింది. నిజామాబాద్ వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. 10 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు ఉన్నాయి. 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 12 పీహెచ్ సీలో 24 గంటల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. కానీ అవన్నీ రికార్డులకే పరిమితమయ్యాయి. ఎందుకంటే మారు మూల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయడం ఇష్టం లేక చాలా మంది డిప్యూటేషన్ పై జిల్లా కేంద్రం లోనూ, పరిసర ప్రాంతాల్లోని పీహెచ్ సీలో తిష్ట వేశారు. దానికి వైద్య ఆరోగ్యశాఖ పేరు ఏమిటంటే డిప్యూటేషన్. ఆ డిప్యూటేషన్ లో లీడర్ల రూపంలో కొన్ని, సిఫాంసులు కొన్ని, పైరవీలు కొన్ని అన్ని చందంగా మారాయి. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయాల్సిన డాక్టర్లు, సీహెచ్ వోలు, సూపర్ వైజర్ క్యాడర్‌లోని సిబ్బంది ఉండడమే పీహెచ్ సీ పని తీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం తెరిచినా సాయంత్రం వరకు మూతపడేవి చాలానే ఉన్నాయి. 24 గంటల వైద్య సేవలు అందజేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అదే పరిస్థితి నెలకొంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే చాలా మంది పేదలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు లేదా జిల్లా జనరల్ ఆసుపత్రులకు ఎంసీహెచ్ లకు రిఫర్ జరుగుతుంటుంది. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ పేదలు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ముందుగా ఆశ్రయించేంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే. అంతేగాకుండా గర్భిణీలకు వైద్య సేవలు, చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్, కుక్క కాటుకు, పాము కాటుకు పీహెచ్ సీలోనే మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ అక్కడ పని చేసే వైద్యుడే లేనప్పుడు సూపర్ వైజింగ్ స్టాఫ్ ఉండనప్పుడు రిఫర్ చేసి చేతులు దులుపుకొంటున్నారనే ఆరోపణలు నిత్యం జరిగే తంతుగా ఉంది. ప్రధానంగా గర్భిణీలను ఉచితంగా వైద్య సేవలు అందుతాయని పీహెచ్ సీలలోనే ప్రసవాలు జరుపాలని ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే నెలలు నిండిన గర్భిణీలను వైద్యులు లేరని ప్రైవేట్ కు ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేసి కల్చరే పెరిగిపోయింది. పీహెచ్ సీలలో ప్రసవాలు సంగతి ఇప్పుడు దేవుడెరుగు అన్న చందంగా మారింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, డెలవరీలను జీజీహెచ్ కు, ఎంసీహెచ్ కు రిఫర్ చేసి తమ పని కాదన్న చందంగా వ్యవహరిస్తున్నారనే వాదనలున్నాయి. డిప్యూటేషన్ల వ్యవహారంపై విచారణ జరిపి అనర్హులకు ఉన్న డిప్యూటేషన్లను రద్దు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇంటర్మీడియట్ రద్దుపై ప్రభుత్వ స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలి

పిడిఎస్‌యూ డిమాండ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఇంటర్మీడియట్ బోర్డు రద్దు, సమస్యలు, సవాళ్లు – పరిష్కారాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో నిజామాబాద్ నగరంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా వక్తలు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నేర్ర రామారావు, రిటైర్డ్ పెన్షన్ ఉద్యోగ రాష్ట్ర నాయకులు రామ్మోహనావు, డిసిఈబి సెక్రెటరీ సీతయ్య, సిఎల్సి రాష్ట్ర కార్యదర్శి అల్లోట్ రవీందర్, టియుసిఏ జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్, టిపిటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, ప్రేమ్ సింగ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయాలనే ఆలోచనను స్వాగతిస్తున్నప్పటికీ ఈ ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన విధివిధానాలు, కార్యాచరణ ప్రణాళికను ప్రకటించకుండా ముందుకు వెళ్లడం అనేక



సందేహాలకు,సమస్యలకు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంటర్మీడియట్ కళాశాలల విలీనం అనంతరం ప్రస్తుతం పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఇతర ఉద్యోగుల పరిస్థితి, వారి గెజిటెడ్ హోదా, వేతనాలు, సర్వీస్ నిబంధనలు, పదోన్నతుల మీద స్పష్టత లేదన్నారు. కళాశాలలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు,ఇతర మౌలిక వసతులను కల్పించకుండా విలీనం సాధ్యం కాదన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలు విలీనం అయిన తర్వాత మిగిలిపోయే ప్రభుత్వ భవనాలు,విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు లేదా ఇతర అవసరాలకు కేటాయించడానికే ఈ విలీన ప్రక్రియను చేపడుతున్నారా అని ప్రభుత్వాన్ని అడిగారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదనే కారణంతో సంస్కరణలు చేపట్టడం కాకుండా?ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన విద్య,తగినంత మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మౌలిక వసతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు,క్రీడా మైదానాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం అనేది కేవలం విద్యార్థుల సమస్య మాత్రమే కాదనీ, అది సమాజ భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యత అని అన్నారు. అందుకోసం విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు,అధ్యాపక సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ?జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు నసీర్, నితిన్, సహాయ కార్యదర్శి సృజన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుభోద్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే ప్రాణంగా బతికిన నాయకుడు అగ్గు ఎర్రన్న

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : రైతు కూలీ సంఘం ఉద్యమ నేత అగ్గు ఎర్రన్న తను మరణించే వరకు పోరాటాలే ఊపిరిగా ?ప్రజలే ప్రాణంగా బతికారని అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వర్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య లు అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు అగ్గు ఎర్రన్న సంతాప సభ మోపాల్ మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి సభ ప్రాంగణం వరకు డప్పు డోలు ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వి. కోటేశ్వర్ రావు, గౌని ఐలయ్య లు మాట్లాడుతూ ఎర్రన్న జీవితకాలం రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడని,వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టలకు వ్యతిరేకంగా,రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎమ్మెస్పీ మద్దతు ధరల్లో చట్టాన్ని పార్లమెంట్లో అమలు చేయాలని , తీవల తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లుల వల్ల రైతులు మోయలేని కరెంటు బిల్లును



డ్రాప్ ఆఫ్ చార్జీల పేరుతో నిలదీస్తూ విధానాలను రద్దు చేయాలని తదితర డిమాండ్స్ అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడని వారు అన్నారు.రైతు వ్యతిరేక విధానాలే కాకుండా గ్రామాల్లో ఎవరికి ఏ సమస్య ఉన్న వెళ్ళి పరిష్కరించే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్యా, ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కే సాయన్న,మోపాల్ సర్పంచి ద్యావ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అగ్గు చిన్నయ్య??సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ మోపాల్ మండల కార్యదర్శి బండమీద నర్సయ్య, డివిజన్ కార్యదర్శి పరుశూరి శ్రీధర్, ఎర్రన్న భార్య లక్ష్మీ, కుమారులు ప్రతాప్, ప్రదీప్, కూతురు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పురస్కారం అందుకున్న కొలనూరు విద్యార్థిని సుష్మిత

. . . పద్య కవితల పోటీలో ప్రతిభకు గుర్తింపు

. . . పద్మభూషణ్ డాక్టర్ కె.ఎ.వరప్రసాదరెడ్డి చేతుల మీదుగా మెమెంటో ప్రశంసాపత్రం ప్రదానం



హైదరాబాద్, బతుకమ్మ : జాతీయస్థాయి పద్య కవితల పోటీలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన విద్యార్థిని నాంతాబాద్ సుష్మిత ప్రతిభ చాటి తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రోత్సాహక బహుమతి సొంతం చేసుకుంది. కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుష్మితకు హైదరాబాద్ అబిడ్స్‌లోని తిలక్ రోడ్డులో ఉన్న తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఆదివారం నిర్వహించిన బాలల సాంస్కృతికోత్సవంలో పురస్కారం అందజేశారు. శాంతా–వసంతా ట్రస్టు అధినేత పద్మభూషణ్ డాక్టర్ కె.ఎ. వరప్రసాదరెడ్డి చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసాపత్రం అందుకున్నారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి. రమణాచారి రిటైర్డ్ ఐఏఎస్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన సుష్మితను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

దారి దీపం కవితల పుస్తకావిష్కరణ

ఏర్గట్ల,బతుకమ్మ: పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్గట్లలో 9వ తరగతి చదువుతున్న పెరక రాజేష్ రాసిన దారి దీపం అనే వచన కవితల పుస్తకాన్ని హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ మందిరంలో సంస్థ అధ్యక్షులు ఎల్లూరి శివారెడ్డి,శాంత వసంత ట్రస్ట్ అధ్యక్షులు పద్మ విభూషణ్ వరప్రసాద్ రెడ్డి పూర్వ ఐఏఎస్ అధికారి రమణాచారి,తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, కార్యక్రమ నిర్వాహకులు గరిపెల్లి అశోక్ ఇతర పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. చిన్న వయసులోనే చక్కని కవితలు రాసి పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఏర్గట్ల విద్యార్థులు సాహిత్యంలో గొప్పగా రాణిస్తున్నారని, ఇలాంటివి ఇంకా మునుముందు అన్ని ప్రక్రియలో విద్యార్థులు పుస్తకాలు రాయాలని తెలిపారు. 50 కవితలతో రాజేష్ రాసిన దారి దీపం పుస్తకం చాలా బాగుందని, చిన్న వయసులో సామాజిక బాధ్యతలను చూపించే కవితలు బాగారాసారని రాజేష్ ను పెద్దలు మెచ్చుకున్నారు.. విద్యార్థులను సాహిత్య ప్రక్రియ పరంగా ప్రోత్సహిస్తున్న ఏర్గట్ల పాఠశాల తెలుగు పండితులు ప్రవీణ్ శర్మను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతమంది పెద్దల చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించిన రాజేష్ ను పాఠశాల జిజెటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



తమిళనాడుకు చేరుకున్న ఇందూరు అయ్యప్పల పాదయాత్ర



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇందూరు నుంచి శబరిమల వరకు అక్టోబర్ లో ప్రారంభించిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర ఆదివారం తమిళనాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్వాములందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఆటంకం లేకుండా శబరిమల వరకు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఇందూరు శ్రీధర్మశాస్త్ర పాదయాత్రను జ్ఞానేశ్వర్ గురు స్వామి నేతృత్వంలో కొనసాగుతుంది. మొత్తం 40 మంది అయ్యప్ప స్వాముల బృందం ఇప్పటి వరకు సుమారు 850కిలో మీటర్లు నడిచారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను దాటుకొని తమిళనాడులోకి ప్రవేశించారు. పాదయాత్రలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, 3వ డివిజన్ కార్పొరేటర్ ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ 18వ వార్డు కౌన్సిలర్ శ్రావణ్ కుమార్,స్వాములు మధు, శ్రీనివాస్, అజయ్, గంగా ప్రసాద్ తదితరులున్నారు.

గ్రామ భద్రతకు మరో ముందడుగు తిప్పారం తండా ఆదర్శం

రూ.2.50 లక్షల వ్యయంతో 12 సీసీ కెమెరాల ఏర్పాటు



సదాశివనగర్, బతుకమ్మ : గ్రామ భద్రతకు అసాంఘిక కార్యక్రమాల నిరోధానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడాయని, ఒక కెమెరా పది మంది పోలీసులతో సమానమని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో రూ. 2.50 లక్షల వ్యయంతో 12 సీసీ కెమెరాల ఏర్పాటు చేయగా వాటిని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, సర్పంచ్ గంగారాం నాయక్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ భద్రతకు చొరవ చూపిన తండా వాసులను అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. జిల్లాలోని ప్రతి గ్రామం ఇదే స్ఫూర్తితో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ వీరయ్య, ఎస్ఐ మహేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ పత్రాలు పంపిణీ.

కౌన్సిలర్ మామిరి సందీప్,



భీమ్‌గల్, బతుకమ్మ : పట్టణంలోని 8వ వార్డులో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు.వార్డు కౌన్సిలర్ మామిరి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డి.గజానంద్, చైర్‌పర్సన్ బోదిరే.నాగమణి స్వామి, వైస్ చైర్‌పర్సన్ సంటిలత (నర్సయ్య) ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మామిరి సందీప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా చేయూత పింఛన్ మంజూరు కావడంతో లబ్ధిదారులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మజార్, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సహజ ప్రసవాలపై అవగాహన ర్యాలీ

సిజేరియన్ ప్రసవాలు తగ్గించి సహజ ప్రసవాలను ప్రోత్సహించాలి.

డాక్టర్ ప్రకాష్ రాథోడ్



బాన్సువాడ, బతుకమ్మ: సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధ్యమైన సందర్భాల్లో సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని మాతా శిశు ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ ప్రకాష్ రాథోడ్ సూచించారు. సొసైటీ ఆఫ్ మిడ్‌వైఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రి నర్సింగ్ కళాశాల నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణులు తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని, సహజ ప్రసవాలపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని డాక్టర్ ప్రకాష్ రాథోడ్ సూచించారు. తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వైద్యుల సూచనల మేరకు ప్రసవ విధానాన్ని నిర్ణయించుకోవాలని తెలిపారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అను ప్రణతి మాట్లాడుతూ ప్రస్తుతం సిజేరియన్ ప్రసవాల సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు సహజ ప్రసవాలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం మాతా శిశు ఆసుపత్రి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల విజయమ్మ, కౌన్సిలర్ మహమ్మద్ అబ్దుల్ కలీక్, కోఆప్షన్ సభ్యులు కాసుల రోహిత్, సుల్తానా గౌస్, వైద్య సిబ్బంది, నర్సింగ్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇందూరుకు చేరుకున్న అయ్యప్ప ప్రచార రథం

స్వాగతం పలికిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భాగ్యనగరంలో డిసెంబర్ 12న నిర్వహించే అయ్యప్ప కోటి నామార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రచార రథం ఆదివారం ఇందూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి అయ్యప్ప స్వామి కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అయ్యప్ప స్వామి నామాన్ని కోటి సార్లు జపించే బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పేర్కొన్నారు. మాలధారణ చేసిన ప్రతి అయ్యప్ప స్వామికి మంచి అవకాశం అన్నారు. ఇందూరు నుంచి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రచార రథంతో పాటు పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మఠం పవన్, ఆగమయ్య గురుస్వామి, పార్టీ రాజేందర్, రాజేష్ స్వామి, అయ్యప్ప సేవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏర్గట్ల,పాఠశాలలో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రధానోపాధ్యాయులు కొమిరిగిరి కృష్ణ చారి



ఏర్గట్ల,బతుకమ్మ: ఏర్గట్ల మండల కేంద్రంలో జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో గెస్ట్ పార్ట్‌టైమ్ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమిరిగిరి కృష్ణ చారి తెలిపారు.ఈ పోస్టు భర్తీ నిమిత్తం అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయని అన్నారు.అభ్యర్థుల విద్యార్హతలుబీఈడీ,ఇన్ స్పెషల్ ఎడ్యుకేషనల్ అర్హత కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.బీఈడీ అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో డిఈడీ డిప్లమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషనల్ అర్హత కలిగిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవడం జరుగును.ఉద్యోగ వివరాలు-పోస్టుల సంఖ్య:01,ఉద్యోగ కాలపరిమితి:5 నెలలు,నెలసరి వేతనం:16,500/-రూపాయలు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు దరఖాస్తును జెడ్ పి హెచ్ ఎస్ ఏర్గట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరిగిరి కృష్ణాచారి కి సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

బంజారా ఉద్యోగుల ఐక్యతకు సంఘం బలోపేతమే లక్ష్యం.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు నిర్ణయం

సభ్యత్వ నమోదుపై తీర్మానం.



బాన్సువాడ, బతుకమ్మ : ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమ్మేళన సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న బంజారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. ఉద్యోగుల ఐక్యత, సంఘ అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు మోతీరాం నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంబ్య నాయక్, డివిజన్ అధ్యక్షుడు లచ్చిరాం నాయక్, మండల విద్యాధికారి, సంఘ సలహాదారుడు దేవిసింగ్, బాన్సువాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోపి, గౌరవ అధ్యక్షుడు ప్రకాష్, జుక్కల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి హీరా జాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. . . . బంజారా సంఘ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ నూతన సంవత్సరానికి సంబంధించి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక డైరీ రూపొందించి ఆవిష్కరించాలని నిర్ణయించారు. అలాగే సంఘం పేరు, లక్ష్యాలు, కార్యక్రమాలు, ముఖ్య నాయకుల వివరాలతో ప్రత్యేక క్యాలెండర్‌ను రూపొందించి సభ్యులకు అందించాలని తీర్మానించారు. సంఘంలో సభ్యత్వ నమోదును విస్తృతం చేయడంతో పాటు ప్రతి బంజారా ఉద్యోగి, ఉపాధ్యాయుడు,అధికారి సంఘంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి సభ్యుడి నుంచి ఏడాదికి రూ. 200 సభ్యత్వ రుసుముగా వసూలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బంజారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి ఐకమత్యంతో ముందుకు సాగాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి, సామాజిక ఐక్యతకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెండవసారి టిజిఓ అధ్యక్షుడిగా అమృత్ కుమార్





డైరీ రూపకల్పనపై కీలక నిర్ణయాలు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అమృత్ కుమార్ రెండవసారి ఎన్నిక య్యారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర సంఘం పరిశీలకులుగా సంతోష్ కుమార్, ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. టీజీవో అధ్యక్షుడిగా అమృత్ కుమార్ గతంలో ఒకసారి పని చేశారు. అలుక కిషన్ అధ్యక్షు డిగా ఉన్న తర్వాత కార్యదర్శిగా ఉన్న ఆయన రెండవసారి ఆ పదవిని చేపట్టారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ డి. హన్మంత్ రెడ్డి, కార్యదర్శి దండు స్వామి, కోశాధికారిగా జగదీశ్వర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026 సంవత్సరానికి గాను జిల్లాలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, కొత్తగా నియమితులైన గెజిటెడ్ అధికారులందరినీ సంఘంలో చేర్పించాలని తీర్మానించారు. బదిలీలు, పదోన్నతుల వల్ల ఖాళీ అయిన జిల్లా కార్యవర్గ పదవులను నూతన ఆఫీస్ బేరర్ల (కో-ఆప్షన్)ఏకగ్రీవంగా భర్తీ చేశారు. . . . 2027 టీజీవో డైరీ, క్యాలెండర్ ముద్రించాలని తీర్మాణం నూతన సంవత్సరం సందర్భంగా 2027 డైరీ, క్యాలెండర్ బాధ్యతను కార్యవర్గ సభ్యులకు అప్పగించారు. 2026 సంవత్సరానికి గాను జిల్లాలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, కొత్తగా నియమితులైన గెజిటెడ్ అధికారులందరినీ సంఘంలో చేర్పించాలని తీర్మానించారు. బదిలీలు, పదోన్నతుల వల్ల ఖాళీ అయిన జిల్లా కార్యవర్గ పదవులను నూతన ఆఫీస్ బేరర్ల (కో-ఆప్షన్)ఏకగ్రీవంగా భర్తీ చేశారు. నూతనంగా ఎన్నికైన వారు సంఘం బలోపేతానికి, గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, పరిశీలకులు సంతోష్ కుమార్ లు పిలుపునిచ్చారు

హార్డ్ వేర్ పార్క్ భూ సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలుస్తాం

ఐక్యతతో పోరాడితేనే భూ సమస్యకు పరిష్కారం: ప్రొఫెసర్ కోదండరాం



హైదరాబాద్, బతుకమ్మ : రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల, ఎం.ఎం. కుంట,నాదర్‌గుల్ గ్రామాల పరిధిలో హార్డ్ వేర్ పార్క్ భూసేకరణతో ఏర్పడిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో హార్డ్ వేర్ పార్క్ భూసేకరణ బాధితుల సమావేశం నిర్వహించారు. అభినందన హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ, హార్డ్‌వేర్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ (జేఏసీ), తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు, టి.జే.ఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి. నరసింహ, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య,టి.జే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గతంలో అధికారులను కలిసినప్పుడు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా, మరోసారి సమావేశమవుదామని వాయిదాలు వేస్తూ వచ్చారని అన్నారు. అయితే, ప్రస్తుతం భూములకు సంబంధించిన పూర్తి సమాచారం, అన్ని పత్రాలు సేకరించామని, భూముల విస్తీర్ణం, ప్రస్తుత పరిస్థితి,న్యాయపరమైన అంశాలపై స్పష్టమైన వివరాలు మన చేతిలో ఉన్నాయని తెలిపారు. ఈ సమాచారంతో ప్రభుత్వాన్ని నిర్దిష్టంగా ప్రశ్నించి, సమస్య పరిష్కారం కోసం గట్టిగా నిలబడే అవకాశం ఏర్పడిందన్నారు. పూర్తి వివరాలతో కూడిన లేఖను ఎంపీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటూ వారితో కలిసి పోరాడుతామని స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న బాధితులు నిరాశ చెందకుండా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 2004లో హార్డ్ వేర్ పార్క్, వర్క్ సెంటర్ పేరుతో చేపట్టిన భూసేకరణలో భాగంగా సుమారు 5 వేల ఎకరాలకు 28 నోటిఫికేషన్లు జారీ చేశారు. అయితే, నష్టపరిహారం చెల్లించని అనేక భూములను కూడా టీజీఐఐసీ?పేరుతో రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ భూసేకరణను సవాలు చేస్తూ రైతులు న్యాయస్థానాలను ఆశ్రయించగా,ఆదిభట్లలోని సర్వే నంబర్లు 46 నుంచి 53 వరకు జారీ చేసిన నోటిఫికేషన్లను హైకోర్టు కొట్టివేయగా,రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలును సుప్రీంకోర్టు కూడా కొట్టివేసింది. ఇదే పరిధిలోని సర్వే నంబర్ 67లో ఉన్న అభినందన హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన 245 ప్లాట్ల చుట్టూ ఇటీవల అధికారులు నోటీసులు ఇవ్వకుండా, నష్టపరిహారం చెల్లించకుండా ప్రహరీ గోడ నిర్మించడంతో వివాదం ఏర్పడింది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో బాధితులు ఆందోళన చేపట్టారు. తమ జీవితకాల సంపాదనతో ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్య??మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం చేయాలని, సుమారు 20 వేల ప్లాట్ల యజమానుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో బాధితుల భూములను భూసేకరణ నోటిఫికేషన్ల నుంచి మినహాయించి?నిషేధిత జాబితా నుంచి తొలగించాలని,అభినందన హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధీనంలోని భూముల నుంచి టీజీఐఐసీ అధికారులు తక్షణమే వైదొలగాలని డిమాండ్ చేశారు. భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి రైతులు, ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యకు సంబంధించి ఇటీవల జరిగిన పరిణామాన్ని జేఏసీ నాయకులు ప్రస్తావించారు. బాలాపూర్ మండల తహసీల్దార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో, క్షేత్రస్థాయిలో ప్లాట్ల యజమానులే తమ ప్లాట్ల స్వాధీనంలో ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. ఈ నివేదికను తమ ఐక్య పోరాటానికి లభించిన విజయంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు మద్దతు తెలిపి బాధితులకు అండగా నిలవాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హార్డ్ వేర్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్, హైకోర్టు న్యాయవాది మాధవరం రామేశ్వర్ రావు, టి.జే.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ దార సత్యం, అభినందన హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గండూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.ఆర్.కె. నరేంద్ర, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల హామీని నిలబెట్టుకోవాలి

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి

టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానకార్యదర్శి బసవపున్నయ్య

హైదరాబాద్, బతుకమ్మ : జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, ఇండ్లస్థలాల కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినా అది పని చేస్తుందా?లేదా? అన్న అనుమానం కలుగుతోందని ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఏర్పడి 20 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ద్విదశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం తీర్మానించింది. అలాగే జనవరి 3న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర తృతీయ మహాసభలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. మహాసభలను విజయవంతం చేయాలని ఫెడరేషన్ యాక్టింగ్ అధ్యక్షులు పిల్లి రాంచందర్, ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమాజహితం కోసం పని చేస్తున్నారని గుర్తు చేశారు. అనేక కష్టాలకోర్చి వార్తలు సేకరిస్తున్నారని చెప్పారు. వరంగల్, కరీంనగర్,మహబూబ్‌నగర్‌తోపాటు ఇతర జిల్లాల్లో ఉన్న జర్నలిస్టు సోసైటీలకు ఇండ్లస్థలాలు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని అప్పగించాలని కోరారు. కొన్ని జిల్లాల్లో అక్రిడేషన్ కార్డు జారీచేయాలంటే పోలీస్ ఎంక్వాయిరీ చేస్తున్నారనీ, అలాంటి పద్ధతులను మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికీ అర్హులైన



జర్నలిస్టులకు ఎలాంటి అంక్షలు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ప్రశ్నించే జర్నలిస్టులపై అకారణంగా కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలపక్షాన గొంతెత్తే జర్నలిస్టులకు రక్షణ లేకుండాపోయిందన్నారు. ముఖ్యంగా ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని చెప్పారు. అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఎంతో మంది జర్నలిస్టులకు జర్నలిస్టు హెల్త్‌కార్డులు ఉపయోగపడటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, పి.మాణిక్ ప్రభు, బి.రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు దయాసాగర్, సలీమా, చంద్రశేఖర్, గండ్ర నవీన్, బి.జగదీష్, కొప్పు నిరంజన్, వెంకటేష్, భిక్షపతి, విజయానంద్‌రావుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, జాతీయ కౌన్సిల్‌సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదలకు అందాల్సిన ఇందిరమ్మ చీరలు పొలాల్లో దర్శనం!



అర్హులకు అందని ప్రభుత్వ పథకం.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండలం లోని పలు గ్రామాల్లో పేద ప్రజలకు అందించాల్సిన ఇందిరమ్మ చీరలు పొలాల వద్ద దర్శనమివ్వడం చర్చనీయాంశంగా మారింది. పేదలు కనీసం కట్టుకోవడానికి చీరలు లేక ఇబ్బందులు పడుతుంటే, కొందరి ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న చీరలు పొలాల వద్ద కాపలాకు ఉపయోగిస్తున్నట్లు కనిపిస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాల్సి ఉండగా, ఉన్నవారికి లేనివారికి తేడా లేకుండా పంపిణీ చేయడం



వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ సాయం అందకపోవడం బాధాకరమని వాపోతున్నారు.

అధికారులు స్పందించాలి..

ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిజమైన అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అవసరమైన పేదలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని, ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రీడాలతో మనోనిబ్బరం అలవడుతుంది

చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కీలకం.

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా

70 వ ఎస్ జీ ఎఫ్ అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీలు ముగిరపు వేడుకలు.

మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



భీమ్ గల్, బతుకమ్మ :జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను, కష్టనష్టాలను సమతుల్యంగా ఎదుర్కొనే మనోనిబ్బరం కేవలం క్రీడల ద్వారానే అలవడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణం కేంద్రంలోని కృషి పాఠశాల ఆతిథ్యంలో నిర్వహిస్తున్న అర్బన్,మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులనుద్దేశించి ప్రసంగించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఆటల్లో పాల్గొనడం వల్ల ఒత్తిడిని జయించే మానసిక పరిపక్వత లభిస్తుందన్నారు.ప్రస్తుత రోజుల్లో పిల్లలు స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, వీడియో గేమ్‌లకు బానిసలవుతుండటం పట్ల ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్లు, టీవీల వినియోగం వల్ల పిల్లలపై దుష్పరిణామాలు కలుగుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను వాటికి దూరంగా ఉంచాలని కోరారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట పాటు పిల్లలు క్రీడా మైదానంలో ఆడుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తనలో సగం క్రీడాస్ఫూర్తి (స్పోర్ట్స్‌మ్యాన్ స్పిరిట్) ప్రవహిస్తుందని, అనివార్య కారణాల వల్ల టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రాలేకపోయినప్పటికి, నిర్వాహకుల ఆహ్వానం మేరకు బిజీ షెడ్యూల్‌లోనూ క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు విచ్చేశానని తెలిపారు. క్రీడల అభివృద్ధికి, పోటీల నిర్వహణకు ఒక శాసనసభ్యుడిగా మాత్రమే



కాకుండా, ఒక క్రీడాకారుడిగా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న చిన్నారులకు ఆశీస్సులు అందిస్తూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, పోటీల్లో భాగస్వామ్యం కావడమే ఒక గొప్ప విజయమని ప్రశాంత్ రెడ్డి అన్నారు. విజయం సాధించిన వారు ఆ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు, ఓడిపోయిన వారు నిరాశ చెందకుండా తదుపరి పోటీల్లో గెలిచేందుకు కఠోర సాధన చేయాలని పిలుపునిచ్చారు. క్రీడల పట్ల ఉన్న మక్కువతో ఖర్చుకు వెనుకాడకుండా మండల స్థాయి క్రీడా పోటీలకు ఆతిథ్యమిస్తున్న కృషి పాఠశాల ఫౌండర్ వేముల రవీందర్ రెడ్డి, అజిత్ రెడ్డి, పాఠశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. గతంలో తన తండ్రి స్వర్గీయ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి కలిసి వేల్పూరులో వివిధ క్రీడలు ఆడేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో క్రీడలను సజీవంగా ఉంచుతూ, టోర్నమెంట్‌ను విజయవంతంగా నడిపిస్తున్న పీఈటీ (వ్యాయామ ఉపాధ్యాయ) సోదరీసోదరులు, విద్యాసాగర్ రెడ్డి, ఆర్జనైజింగ్ సెక్రటరీ రమణ, భీమ్ గల్ ఎంఈఓ స్వామిలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ గల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కృషి పాఠశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక.

అధ్యక్షుడిగా నీరడి ప్రవీణ్ కుమార్.

ప్రధాన కార్యదర్శిగా బేగరి కామయ్య



బాన్సువాడ బతుకమ్మ: కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని నెమలి గ్రామ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ మాజీ ఏఎంసీ చైర్మన్ ఎన్. నరసింహులు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట ప్రశాంత్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నె చిన్న సాయిలు హాజరయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి నియామక పత్రాలను అందజేశారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా నీరడి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బేగరి కామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బేగరి శంకర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన సంఘం సభ్యులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గాల ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యంగా నిలబడి, హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని సూచించారు.సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సామాజిక చైతన్యం, ఐక్యత పెంపొందించేందుకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నస్రుల్లాబాద్ మండల నాయకులు రెడ్డి లక్ష్మి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దరఖాస్తుల శ్రీనివాస్, బేగరి సెంట్రింగ్ సాయిలు, నెమలి గ్రామ అంబేద్కర్ సంఘ నాయకులు బేగరి మోహన్, బేగరి సాయిలు, బేగరి బాలరాజ్, నీరడి సాయిలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదు

బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు బాజా లలిత



కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో గతేడాది వచ్చిన వరదల్లో నష్టపోయిన వారిని ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఇప్పటికి అమలుకు నోచుకోవడం లేదని బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు బాజా లలిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కామారెడ్డిలోని తన నివాసంలో లలిత విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాల అవుతున్న కామారెడ్డి మున్సిపల్ అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోకి జి.ఆర్ కాలనీలోకి వచ్చి వరదల ప్రాంతంలో కొట్టుకపోయినటువంటి డివైడర్స్ చూడడం జరిగిందని,సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు తట్టడే మొరంబోసిన పాపాన లేరని అన్నారు. రాత్రి సమయంలో కామారెడ్డి చీకటిమంగా మారుతుందని దానిని అదునుగా చేసుకొని దొంగలు బీభత్సంగా వస్తున్నారని, డివైడర్ పైన లైట్స్ పెట్టాలని డిమాండ్ చేశారు.?ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కూడా మున్సిపల్ పరిధిలోని 49 వార్డులలో ఎక్కడికి అక్కడే చెత్తాచెదారం మురికి కాలువలు ఏరకపోతున్నాయని,మున్సిపల్ వార్డులలో మున్సిపల్ కార్మికులు కూడా లేక చెత్తాచెదారం పేరకపోతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి లోనే నామినేషన్ వేసి ఓడిపోయామని భయంతో కామారెడ్డి మున్సిపల్ కు నిధులు ఇవ్వడం లేదని నేను సూటిగా ప్రశ్న ఇస్తున్నానన్నారు.కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి బతకమ్మ పండగకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పడం తప్ప సద్దుల బతుకమ్మ రోజు చీకట్లో బతుకమ్మలు వేయడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఒక అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవని,?కామారెడ్డి మున్సిపల్లో ఎవరు అవినీతికి పాల్పడిన వారి భరతం పడతానని ఎమ్మెల్యే కాకముందు చెప్పావని గెలిచి మూడు సంవత్సరాలు అవుతున్న మున్సిపల్ లో ఇంత అవినీతి జరుగుతున్న మీరు ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. మీ సొంత మేనిఫెస్టో 150 కోట్లతో ప్రతీ మండలంలో హాస్పిటల్ స్కూల్స్ నిర్మిస్తానని చెప్పి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు దాని ఊసే లేదని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే బీసీ సంఘం తరపున మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని హెచ్చరించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేల్పూర్, బతుకమ్మ : మండలంలోని పచ్చల నడుకుడ ఎస్ఎస్సి 1986 87 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఇజ్రాయిల్ లో ఉంటున్న మిత్రుఎడు పీరి అనంతరావు తమ బ్యాచ్ ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఫోన్ చేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా తోటి మిత్రులు అందరూ ఒకే వేదికపై సమావేశాన్ని ఏర్పరచుకొని ఈ సమ్మేళనానికి సహకరించిన అనంతరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ వేదికపై తమ పూర్వ తోటి మిత్రుడు ప్రస్తుత ఉపాధ్యాయులు సయ్యద్ బాసిత్ ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై కలెక్టర్, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకోవడంతో వారిని వేదికపై శాలువా, పూలమాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో బాసిత్ ఇంకా పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు సయ్యద్ బాసిద్ మాట్లాడుతూ సన్మానించిన తోటి స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది ఒకే పాఠశాలలో చదువుకుని మళ్లీ ఒకచోట కలుసుకునే ఒక మధురమైన వేదుకని,కాలక్రమంలో చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా వేర్వేరు



ప్రాంతాలకు వెళ్లిన బాల్య మిత్రులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడానికి ఇది ఒక చక్కని వేదికని అని అన్నారు. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తాము చదువుకున్న తరగతి గదులు, ఆడుకున్న ఆటస్థలం, చిన్ననాటి అల్లరి పనులు, మధురమైన స్నేహాలను మళ్లీ గుర్తుచేసుకొన్నారు. బిజీ జీవితంలో దూరమైన పాత స్నేహితులతో మళ్లీ కలుస్తూ, వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఒకరికొకరు అండగా నిలవడం, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటుదం ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడం వంటి వాటిపై చర్చించారు. ప్రస్తుతం పాఠశాల అభివృద్ధికి ఏర్పాటు చేసిన "మనబడి –మన నిధి" ద్వారా చేపట్టిన సహకారాలు అలాగే భవిష్యత్తులో పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు, పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా, ఇతర రూపాల్లో సహాయం చేయడం వంటి విషయాలు పై చర్చించి ఇంకా పాఠశాల అభివృద్ధికి ఇలా తోడ్పాటును అందించాలని వారు నిర్ణయించుకొన్నారు. పాత మిత్రులందరూ కలుసుకుని తమ ప్రస్తుత జీవితం, కుటుంబం, వృత్తి విశేషాలను పంచుకోవడం, ఒకరికొకరు పరిచయం చేసుకొన్నారు. పాత రోజులను గుర్తుచేసేలా చిన్ననాటి ఆటలు, పాటలు, నాటకాలను నెమరువేసుకొన్నారు. అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, అది గతాన్ని గౌరవిస్తూ, వర్తమానంలో ఆనందాన్ని పంచుకుంటూ, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే ఒక భావోద్వేగభరితమైన కలయికని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

మంచిప్ప కొండెం చెరువు ప్రాజెక్టును

పాత డిజైన్‌తోనే పూర్తి చేస్తాం..

రైతుల కోరిక మేరకే ప్రాజెక్టు ప్రణాళికలు రూపొందించా మన్నారు. గత ప్రభుత్వం రూ.1,300 కోట్లతో పూర్తయ్యే పనులను రూ.3,000 కోట్లకు పెంచిందని ఆరోపించారు. ఆదివారం కొండెం చెరువు పనులను స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషన్ల కోసం ప్రాజెక్టు అసలు స్వరూపాన్ని మార్చారన్నారు. కాళేశ్వరం తరహాలో ప్రజాధనాన్ని వృథా చేయాలని చూశారన్నారు. మంచిప్ప చెరువు పంపు నుంచి పైపులైన్ ద్వారా సిరికొండ, గడ్కోల్ తదితర ప్రాంతాల కు సాగునీరు అందించే దిశగా చర్యలు చేఎ ట్టామ న్నారు. పైప్‌లైన్ సామర్థ్యం, నీటి సరఫరాకు సంబంధిం చిన సాంకేతిక అంశాలు, చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తూ ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచిప్ప కొండెం చెరువు ప్రాజెక్టుకు అసలు డిజైన్ రూపొందించిం దన్నారు. సుమారు రూ.1,300 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ఈ ప్రాజె క్టులో దాదాపు రూ.900 కోట్లతోనే 85 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభు త్వం రైతులకు ఉపయోగపడే అసలు డిజైన్‌ను రద్దు చేసి, రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు స్వరూపాన్నే మార్చిందని విమర్శించారు. రూ.1,300 కోట్లతో పూర్త య్యే ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని ఏకంగా రూ.3,000 కోట్లకు పెంచారని ఆరోపించారు. రీడిజైన్ పేరుతో భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేసినప్పటికీ రైతులకు ఆశించిన ప్రయోజనం చేకూరలేదని పేర్కొన్నారు. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు అసలు ప్రణాళికను మార్చి ప్రజాధనంపై భారం మోపారని, కాళేశ్వరం ప్రాజెక్టు తరహాలో మంచిప్ప ప్రాజెక్టును కూడా వివాదాల్లోకి నెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని గత పాలకులు ప్రయత్నించారని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభిప్రాయాలు,అవసరాలను పరిగణనలోకి తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేయాలని సంకల్పించిందన్నారు. రైతుల కోరిక మేరకే ప్రణాళికలు రూపొందిస్తూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన అసలు డిజైన్‌ను పునరుద్ధరించి, అదే ప్రణాళిక ఆధారంగా పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

బీఎం సందీప్‌కు స్వాగతం పలికిన సీఎం, పీసీసీ చీఫ్

ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వాన్ని బలోపేతం చేయడానికి మంత్రులు, పీసీసీ కలిసి పని చేయాలని బీఎం సందీప్ పిలుపు నిచ్చారు. త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి తర్వాత జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు.



పండుగల సమయంలో స్వీట్లను ఎక్కువగా తింటే

షుగర్ లెవల్స్ ఎప్పటికీ అలాగే ఉంటాయా..?

వెబ్ డెస్క్, బతుకమ్మ:పండుగలు, వేడుకలు వచ్చాయంటే స్వీట్లు, పిండి వంటలు, చక్కెర పానీయాలు తీసుకోవడం సాధారణం. అయితే కొన్ని రోజుల పాటు మితిమీరిన చక్కెర పదార్థాలు తీసుకున్న తర్వాత తిరిగి సాధారణ ఆహారపు అలవాట్లకు మారినా రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే అదుపులోకి వస్తాయా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ప్రీడయాబెటిస్ ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని రోజులు ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల ప్రతి ఒక్కరిలో వారాల తరబడి రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ఉంటాయని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. చక్కెర స్థాయిలు నిరంతరం అసాధారణంగా నమోదవుతుంటే మాత్రం వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.

స్వీట్లను తిన్నాక పరిస్థితి ఎలా ఉంటుంది..?

మనం తీసుకునే కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియ సమయంలో చక్కెరలుగా విడిపోయి రక్తంలో కలుస్తాయి. ఈ గ్లూకోజ్‌ను శరీర కణాలు ఉపయోగించుకోవడానికి, అదనపు గ్లూకోజ్‌ను నిల్వ చేసుకోవడానికి క్లోమగ్రంథి ఉత్పత్తి చేసే ఇన్సులిన్ సహాయపడుతుంది. సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించగలిగే వారిలో ఈ ప్రక్రియ ద్వారా కొంత సమయానికి గ్లూకోజ్ స్థాయిలు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర పెరగడం సహజమే. అయితే తీసుకున్న ఆహారం పరిమాణం, శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి, దానికి శరీరం స్పందించే విధానాన్ని బట్టి ఈ పెరుగుదలలో తేడాలు ఉంటాయి. కొన్ని రోజుల పాటు శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలు తీసుకోవడం జీవక్రియపై ప్రభావం చూపుతాయి. స్వల్పకాలంలో అధికంగా చక్కెర తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోవడంతోపాటు ఇన్సులిన్‌కు కాలేయం స్పందించే సామర్థ్యం తగ్గినట్లు చిన్నపాటి అధ్యయనాలు వెల్లడించాయి. అయితే ఆరోగ్యవంతుల్లో కొద్దిరోజుల పాటు అతిగా ఆహారం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సున్నితత్వం, గ్లూకోజ్ స్పందనలో మార్పులు వస్తాయని నిరూపితం కాలేదు.

ప్రీడయాబెటిస్ ఉంటే..

ముఖ్యంగా ప్రీడయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర నియంత్రణ ఇప్పటికే బలహీనంగా ఉంటుంది. ఇన్సులిన్ నిరోధకత కారణంగా శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించలేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ పరిమాణంలో ఆహారం తీసుకోవడం సమస్యను మరింత పెంచుతుంది. మధుమేహం ఉన్నవారిలో అధిక కార్బోహైడ్రేట్ల వినియోగం, మందులు సక్రమంగా వాడకపోవడం, ఇన్సులిన్ మోతాదులో తప్పులు చేయడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. పండుగల సమయంలో వ్యాయామం తగ్గడం, నిద్ర సరిగా లేకపోవడం, ఒత్తిడి, అనారోగ్యం కూడా రక్తంలో గ్లూకోజ్ పెరుగుదలకు కారణమవుతాయి. స్వీట్లు మానేసినా అన్నం, చపాతీలు, ఆలుగడ్డలు వంటి కార్బోహైడ్రేట్లు అధికంగా తీసుకుంటే చక్కెర స్థాయిలపై ప్రభావం కొనసాగుతుంది. బెల్లం, తేనె, బ్రౌన్ షుగర్ కూడా కార్బోహైడ్రేట్లకు మూలాలేనని గుర్తుంచుకోవాలి.

మితిమీరి చక్కెరలను తీసుకుంటే..

మితిమీరిన చక్కెర తీసుకున్న తర్వాత తిరిగి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ముఖ్యం. తగిన పరిమాణంలో కార్బోహైడ్రేట్లు, కూరగాయలు, పప్పులు, బీన్స్, గుడ్లు, చేపలు, చక్కెర కలపని పెరుగు వంటి ప్రోటీన్లు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. పండ్ల రసాలకు బదులుగా పండ్లను తినాలి. చక్కెర పానీయాలకు బదులుగా నీటిని ఎంచుకోవాలి. పరిస్థితిని సరిచేసుకోవాలనే ఉద్దేశంతో అతిగా ఉపవాసాలు ఉండడం, డిటాక్స్ పద్ధతులను అనుసరించడం మంచిది కాదు. భోజనం తర్వాత వీలైతే నడవడం, తగినంత నిద్రపోవడం, వైద్యుల సూచనల మేరకు నీటిని తీసుకోవడం అవసరం. రక్తంలో చక్కెర స్థాయిలు నిరంతరం ఎక్కువగా నమోదవుతున్నా, అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినా వైద్యులను సంప్రదించాలి.

ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం..

ఉపవాస రక్త గ్లూకోజ్ స్థాయి డెసిలీటర్‌కు 126 మిల్లీగ్రాములు లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉండే అవకాశం ఉంటుంది. అయితే నిర్ధారణకు ప్రయోగశాల పరీక్షలు అవసరం. హెచ్‌బీఏ1సీ పరీక్ష గత మూడు నెలల సగటు రక్త చక్కెర స్థాయిలను తెలియజేస్తుంది. కాబట్టి కొన్ని రోజుల పాటు స్వీట్లు ఎక్కువగా తిన్నంత మాత్రాన ఆందోళన చెందకుండా, తిరిగి క్రమబద్ధమైన జీవనశైలిని పాటించాలి. సాధారణ ఆహారపు అలవాట్లకు మారిన తర్వాత కూడా చక్కెర స్థాయిలు అదుపులోకి రాకపోతే అసలు కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

